## దాడిఫర్ కృష్ణ టీవీ5 అనిల్ పెజర్నలిస్టు ఫోటోగ్రా
## డీఎస్యుపై చర్యలు తీసుకోవాలి - ఎచేసిన వారి
## డిమాండ్ఎజిల్లా అధ్యక్షులు ఎస్.యండి.ర



నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- అనంతపురం జిల్లా రాప్తాడు మండలం సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ పై రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు దాడి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ,ఒక్కసారిగా వందల మంది వైసీపీ అల్లరి మూకలు కృష్ణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల సమక్షంలో ఇంత జరిగిన ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం గమనార్హం. తీవ్రంగా గాయపడిన కృష్ణను అనంతపురం పావని ఆసుపత్రికి తరలింపు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్.యండి.రఫీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగు సంవత్సరాలు కాలంలో జర్నలిస్టులపై అనేక రూపాల్లో దాడులు చేస్తూ వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ హక్కును పత్రికా స్వేచ్ఛను కుంగలో తొక్కేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వం చేస్తున్న తప్పుల్ని ఎత్తి చూపిన,చేస్తున్న తప్పులు గురించి మాట్లాడిన,స్వేచ్ఛగా వార్త రాసిన వారిపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేయడం వైసిపి నాయకులకు ఆనవాయితీగా మారింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న కవులు మేధావులు విద్యావేత్తలు పత్రిక విలేకరులు వివిధ రాజకీయ నాయకులు స్పందించి వాక్ స్వతంత్రం కోసం పోరాటం చేయాలని సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది,లేనిపక్షంలో రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

## వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణం... ఎపియుడబ్లుజె.




నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణమని ఎపియుడబ్లుజె నాయకులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఎపియుడబ్లుజె నాయకులు శ్రీనివాస్ సెంటర్ యందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్,జిల్లా అధ్యక్షులు సూర్య మధు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు,కార్యదర్శి ఉస్మాన్ భాష,సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ సిద్ధం సభలో కవరేజ్ కు వెళ్లిన ఏబియన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్) కృష్ణపై కొంతమంది వైసీపీ కార్యకర్తలు అమానుషంగా దాడి చేయడం దారుణమని,ఈ దాడి పత్రికా స్వేచ్ఛను కాల రాస్తుందని,చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విలేకరిపై అమానుషంగా దాడి చేయడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకి ఒక వారధి వలె ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసే విలేకరులపై ఇలాంటి దాడులు చాలా దారుణమని,రాను రాను రాష్ట్రంలో విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల జర్నలిస్టులపై (ఎలక్ట్రానిక్,పత్రికా మీడియా మిత్రులపై) దౌర్జన్యలు,దాడులు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాటిని సమర్థిస్తుందని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఒక మీడియా అధిపతి అని,2019 ఎన్నికలలో ప్రింట్ %ఁ% ఎలక్ట్రానిక్ మిత్రులు ఎంతో కష్టపడే కదా వైసీపీ పార్టీని గెలిపించారని,ఆ విషయం వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల నాయకులకు,కార్యకర్తలకు పెద్ద పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా యాజమాన్యాలపై ఏమైనా ఇబ్బందులు,అభ్యంతరాలుంటే ఆయా యాజమాన్యాలపై వారి ప్రతాపం చూపించుకోవాలి కానీ విలేఖరులపై దాడులు చేయడం దారుణమన్నారు. ఎవరి మీదనో ఉన్న కోపాన్ని,ద్వేషాన్ని రేక్కడితే కానీ డొక్కాడని వారిపై పొట్టకూటి కోసం,కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత జీతం తీసుకుని మీడియా తరపున సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విలేకరులపై దాడి చేయడం చాలా అమానుషమని,కావున విలేకరులపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు అధికారులు విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఇన్‌చార్జ్మురళి,అనుములశ్రీనివాసులు,సాయి,ప్రదీప్,రాజశేఖర్, పరదేశి సుబ్బయ్య తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.




## మహిళ స్వయం సంఘాల ద్వారా ఉపాధి - విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ కుట్టడంలో మహిళలకే పెద్దపీట




జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే 24 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని మహిళ స్వయం సహాయక సంఘాని సందర్శించిన మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా పిడి .యాదయ్య వీరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 01నుండి 12.వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు ఉచిత డ్రెస్ మెటీరియల్ కుట్టబడుతున్నటువంటి కార్యక్రమాన్ని విజిట్ చేస్తూ ఒక్క సంవత్సరానికి రెండు జతల దుస్తులు పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వంఅందజేస్తున్నాది మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 39 ఉండగా బాయ్స్ స్కూల్ పిల్లలు1603 మరియు అమ్మాయిలు 1838 మొత్తం విద్యార్థుల సంఖ్య 3441 ఉన్నారు కాబట్టి (48)కుట్టు మిషన్ల ద్వారా గ్రామ మహిళా సంఘం లోని అభ్యర్థులే కాకుండా టైలరింగ్ వచ్చిన ఎవరైనా మహిళలు ఇట్టి దుస్తులు కుట్టవచ్చు ఒక్క జత కుట్టేవారికి ధర 50 రూపాయల చొప్పున ప్రభుత్వం అందిస్తుంది అయితే ప్రభుత్వం ఎవరికో కాంట్రాక్టర్లకు కాకుండా మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారికి ఆర్థికంగా కొంత ఆదాయాన్ని చేకూర్చాలని ప్రభుత్వం ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టినది ఇట్టి కార్యక్రమంలో మండల ఏపిఎం సునీత మరియు మండలంలో పనిచేస్తున్నటువంటి సీసీలు కృష్ణమ ..సుకన్య .గోవిందమ్మ చంద్రకళ .విజయలక్ష్మి మరియు మండలంలోని పలు గ్రామపంచాయతీల వి వో లు పాల్గొనడం జరిగింది.

## జిల్లా పంచాయతీ అధికారి కరీంనగర్ శ్రీ ఎ.రవీందర్ చిగురుమామిడి గ్రామపంచాయతీ పంచాయతీ ఆస్తుల తనిఖీ






(జనవహిణి బ్యూరో భానుబాబు) :- శుక్రవారం రోజున జిల్లా పంచాయతీ అధికారి కరీంనగర్ శ్రీ ఎ రవీందర్ చిగురుమామిడి గ్రామపంచాయతీ పంచాయతీ ఆస్తుల తనిఖీ లో భాగముగా గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనము, సగ్రిగేషన్ షెడ్, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం మరియు వైకుంఠధామము తదితర ఆస్తుల నిర్వహణ మరియు పారిశుధ్య నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిగురుమామిడి తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఆవరణలో విద్యుత్తు లైటింగ్ అరేంజ్మెంట్ మరియు బయో ఫెన్సింగ్ చేయించి ఇంకా మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంట మండల పంచాయతీ అధికారి పార్నంది శ్రావణ్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే




డివిజనల్ పంచాయతీ అధికారి కరీంనగర్ శ్రీ రాంబాబు ఇందుర్తి , కొండాపూర్, మరియు రేకొండ గ్రామాలలో నిర్వహించబడుచున్న గ్రామపంచాయతీ ఆస్తుల అనగా గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనము, సగ్రిగేషన్ షెడ్, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం మరియు వైకుంఠధామము, తదితర ఆస్తుల ఏర్పాటు నిర్వహణ మరియు పారిశుద్ధ్య నిర్వహణ తనిఖీ చేసి చాలా సక్రమమైన పద్ధతిలో తడి పొడి చెత్త నిర్వహణ మరియు పల్లె ప్రకృతి వనాల నిర్వహణ జరుగుతున్నదని తెలుపుతూ తన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్తుల నిర్వహణ ఇలాగే కొనసాగిస్తూ వాటిని సక్రమ పద్ధతిలో పరిరక్షించాలని రాబోవు తరాలకి వాటి ఉనికిని తెలియజేప్పే విధంగా వాటిని నిర్వహించాలని ఇంకను గ్రామస్థాయిలో చేయదలచిన అభివృద్ధి అందులో ప్రతిబింబించాలని తెలిపారు వీరి వెంట మండల పంచాయతీ అధికారి శ్రావణ్ కుమార్ మరియు సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులుహా పాల్గొన్నారు.



## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు ఆమోదించడం పట్ల కేబినెట్ కు ధన్యవాదాలు.
## - గీకురు రవీందర్, జెడ్పి ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.



జనవహిణి బ్యూరో భానుబాబు చిగురుమామిడి మే 24,2024 :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చారు.రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నకు గుర్తుగా రాష్ట్ర కెబినెట్ ఆమోదం తెలుపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్లతో పాటు కేబినెట్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పి ఫ్లోర్ లీడర్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనన్య సామాన్యమైన తెగువకు తెగింపుకు మారు పేరుగా, మొక్కవోణీ ధైర్యశాలిగా, వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిస బ్రతుకుల బాగుకోసం పాపన్న ఉద్యమించిన తీరు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి దాయకమన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం కుల వృత్తుల వారితో స్వంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగులాయిలపై గేరిల్లా యుద్ధం చేసి గోల్కొండ ఖిల్లాను ఏలిన బహుజన చక్రవర్తిగా పేరు ప్రఖ్యాతులు గడించిన విప్లవ వీరుడన్నారు. సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయడం మసక బారిన చరిత్రను వెలికి తీసి రాష్ట్రములోని బలహీన వర్గాల ఆత్మ గౌరవం నిలుపుకోవడమేనని, బహుజన వీర యోధులకు గుర్తింపు నివ్వడమేనని అన్నారు.పాపన్న వీర గాధ భవిష్యత్తు తరాలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తి దాయకమన్నారు.ఈ పత్రికా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘము మండల అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘము నాయకులు తాళ్లపెల్లి తిరుపతి, బీసీ సంఘము యువత విభాగం ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్ ముదిరాజ్ తదితరులుహా పాల్గొన్నారు.